## డాక్టర్ విజయ్‌రావుకు ఉత్తమ సేవా పురస్కారం



ఉత్తమ సేవా అవార్డుతో డాక్టర్ విజయ్‌రావు జక్కుల

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 27 : ఐఎంఏ తెలంగాణ శాఖ గౌరవ కార్యదర్శి డాక్టర్ విజయ్‌రావు జక్కులకు ఐఎంఏ జాతీయ అప్రిసియేషన్ అవార్డ్ ఫర్ బెస్ట్ అడ్‌జడ్జ్ రాష్ట్ర కార్యదర్శి 2022-23 అవార్డు సేవా పురస్కారాన్ని అందించి సత్కరించింది. బుధవారం కేరళలోని తిరువనం తపురంలో జరిగిన ఐఎంఏ సెంట్రల్ కౌన్సిల్ 84వ వార్షిక సమావేశంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆవార్డు కమిటీ ఆధ్వర్యంలో నిర్వ హించిన కార్యక్రమంలో ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ శరద్‌కుమార్ అగర్వాల్, సెక్రటరీ జనరల్ డాక్టర్ అనిల్‌కుమార్ జె.నాయక్ చేతు ల మీదుగా డాక్టర్ విజయ్‌రావు జక్కుల అవార్డును అందుకున్నారు. ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర శాఖ తరపున గ్రామాల్లో నిరుపేదలకు వైద్య సేవలందించడం, వైద్య విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందేలా కృషి చేస్తున్న తనకు 2022-23 సంవత్సరానికి గాను ఉత్తమ సేవా పురస్కార అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ విజయరావు పేర్కొన్నారు.

**డీఎస్ చౌహాన్‌కు శుభాకాంక్షలు**

పౌర సరఫరాల శాఖ కమిషనర్‌గా బాధ్యతలను స్వీకరించిన ఐపీఎస్ దేవేంద్రసింగ్ చౌహాన్‌ను టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

రవీంద్రభారతి,డిసెంబర్ 27: ఎన్నికలకు ముందు వికలాంగులకు ఇచ్చిన హామీలను రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని వికలాంగుల సేవా సంస్థ అధ్యక్షుడు శణ్ముఖరావు విజ్ఞప్తి చేశారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని సందర్భంగా బుధవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర వికలాంగుల సేవా సంస్థ అధ్యక్షుడు శణ్ముఖరావు, ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ తదితరులు విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి వికలాంగులకు జ్ఞాపికలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. వికలాంగుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన చేస్తామని శణ్ముకరావు తెలిపారు.

**సినీ విజ్ఞాన విశారదీయం గ్రంథావిష్కరణ**

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సాంస్కృతిక కళా బంధు సారిపల్లి కొండల్‌రావు సారధ్యంలో యువకళావాహిని ఆధ్వర్యంలో ఎస్వీ రామారావు సహస్ర పూర్ణ చంద్రదర్శనం సినీ విజ్ఞాన విశారదీయం గ్రంథావిష్కరణ రవీంద్రభారతిలో నిర్వహించారు. సారిపల్లి కొండల్‌రావు సభా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీనటుడు మురళీమోహన్, సాహితీవేత్త వోలేటి పార్వతీశం విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎస్.వి రామరావుకు సహస్ర పూర్ణ చంద్రదర్శనంతో పాటు సినీ విజ్ఞాన విశారదీయం గ్రంథావిష్కరణను నిర్వహించారు. యువకళాహిని అధ్యక్షుడు లంకా లక్ష్మీనారాయణ, మహ్మద్‌రఫీ, గుళ్ళ సూర్యప్రకాశ్‌రావు పాల్గొన్నారు. సభకు ముందు స్వర్ణయుగ సినీ సంగీత విభావరి వీక్షకులను ఆకట్టుకున్నది.

## కొవిడ్ పరీక్షా కేంద్రం సిద్ధం

మెహిదీపట్నం డిసెంబర్ 27 : కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ కోట సమీపంలో ఉన్న గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో కొవిడ్ పరీక్షా కేంద్రాన్ని వైద్యాధికారులు ఏర్పాటు చేశారు. ఈ మేరకు కేంద్రం ఏర్పాటును బుధవారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరోనాను తరిమికొట్టడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామన్నారు.

**వీర్‌బాల్ దివస్ :** నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి ఆగాపురాలో బీజేపీ ఆధ్వర్యంలో వీర్‌బాల్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాయకులు రాహుల్ చంద్ర, భుజేందర్, కొల్లూరు పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


BEFORE THE HONOURABLE CO-OPERATIVE TRIBUNAL OF TELANGANA STATE AT HYDERABAD
□.P.N□. 16 OF 2023

**BETWEEN:**
**Viswa Bharathi Mutually Aided Cooperative Credit Society Ltd, Regd. No. AMC/ HYD(U) MACS 2002(69) /Credit, R/o.#2-2-1132/10A, Opp: SBI, Shivam Road, New Nallakunta, Hyderabad- 500044. Rep by its Chief Executive Officer. Sri.K.Dayanand.**
**...Petitioner**
**AND**
**Sri.Etikala Balakrishna & Others**
**...Respondents**

**To:**
1. Smt. Etikala Shankaramma, W/o. Etikala Venkataiah, Aged about:60 Years, Occ: Housewife R/o.H.No. 30-570, Shiva Nagar Colony, Kanajiguda, Alwal, Secunderabad - 500015.
...Respondent No.3 (MAIN OP)
2. Sri. Nagarapu Krishna Murthy, S/o.N.Manik Prabhu, Aged About:36 Years, Occupation: Private Employee, R/o. H.No.4-3-505, Hanuman Tekdi, Troop Bazar, Hyderabad-500001.
..Respondent No.4 (MAIN OP)

The above named petitioner filed a petition in OP.No. 16 of 2023 U/S 37(1) of TS Mutually Aided Co.operative Societies Act 1995 Claiming for Rs.13,96,907/- (Rupees. Thirteen Lakhs Ninety Six Thousand Nine Hundred and Seven only) as on 31.05.2023 against all the respondents, and filed a petition IA No. 179 of 2023 for taking steps for paper publication in local news paper. The Honourable Co.op Tribunal allowed the IA No. 179 of 2023 on 18.12.2023 and thus posted the matter on 10.01.2024 at 10.30 AM for the appearance of respondent no. 3 & 4 of the above. If you fail to appear in person or through an Advocate, you will be set ex parte and the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
Sd/-**RAHUL KANDHARKAR,** Advocate
Office at 3-1-80/A, Esamiya Bazar, Kachiguda, Hyderabad-500027. Mobile: 9908624087.
Email: rahul@rahullawoffices.com.


# ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

**నేటి నుంచి పథకాలకు దరఖాస్తుల స్వీకరణ**

అబిడ్స్/మెహిదీపట్నం/చార్మినార్, డిసెంబర్ 27: ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం గతంలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను కూడా పరిశీలించాలని గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్ అధికారులను కోరారు. ప్రజా పాలన సమీక్ష సమావేశాన్ని జీహెచ్ఎంసీ భవనంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సహకారం అందించాలని కోరారు. ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు గోషామహల్ నియోజకవర్గం ప్రజలను ఆరు డివిజన్లలో ప్రతి డివిజన్‌కు 4 కేంద్రాల చొప్పున మొత్తం 24 కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజా పాలన స్పెషల్ ఆఫీసర్, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ గీత రాధిక, జీహెచ్ఎంసీ 14వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బాలయ్య మాట్లాడుతూ.. ప్రజా పాలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈనెల 28వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని, ప్రజలు తమ దరఖాస్తులను కేంద్రాల్లో అధికారులకు అందజేయాలని కోరారు. కార్పొరేటర్లు శశికళ కృష్ణ, లాల్‌సింగ్, నాంపల్లి తహసీల్దార్ ప్రేమ్ కుమార్, ఇన్‌స్పెక్టర్ నాగం రవీందర్ పాల్గొన్నారు.

**ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి**

మెహిదీపట్నం: ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. బుధవారం టోలిచౌకిలో జీహెచ్ఎంసీ సర్కిల్ -13 అధికారుల ఆధ్వర్యంలో ప్రజాపాలనపై అవగాహన కల్పించారు. ఈనెల 28 నుంచి జనవరి 6 వ తేదీ వరకు జరగనున్న ప్రజా పాలనలో ప్రజల నుంచి ప్రభుత్వ పథకాలకు సంబంధించిన దరఖాస్తును తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్, ప్రత్యేక అధికారి జియాఉద్దీన్‌లు చెప్పారు. ఈ ప్రజాపాలన జరిగే ప్రాంతాలను ప్రజలకు తెలియచేయడం జరుగుతుందని,ఆ కేంద్రాలకు వచ్చి దరఖాస్తులను అధికారులకు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. జీహెచ్ఎంసీ సర్కిల్-13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, తహసిల్దార్ అహల్య రెడ్డి, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పాలన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్



టోలిచౌకిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్



మెహిదీపట్నం సమావేశంలో మాట్లాడుతున్న నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్

**నాంపల్లిలో... :** మెహిదీపట్నం డివిజన్ అంబాగార్డెన్‌లో అవగాహన కార్యక్రమం జీహెచ్ఎంసీ సర్కిల్ -12 అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ప్రత్యేక అధికారి శ్రీవాత్సవ, నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్, ఆర్డీవో , ఆసిఫ్‌నగర్ ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి, జీహెచ్ఎంసీ సర్కిల్ -12 ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్, తహసిల్దార్ జ్యోతి పాల్గొన్నారు.

**ఎన్నికల హామీలు అమలు చేయాలి..**

చార్మినార్ : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేటి నుంచి కాంగ్రెస్ ఎన్నికల హామీలోని ఆరు గ్యారంటీ పథకాలను అమలు పర్చడానికి సీఎం సిద్ధమయ్యారని బహదూర్‌పుర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పులిపాటి రాజేశ్‌కుమార్ తెలిపారు. నేటి నుండి ఫలక్‌నుమా డివిజన్‌లోని ఆరు డివిజన్లలో నాలుగు కేంద్రాల చొప్పున ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులను అందుకోనున్నామని తెలిపారు. నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు సమన్వయంతో పని చేయాలని పులిపాటి రాజేశ్ తెలిపారు.

### దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలు

బేగంబజార్ డివిజన్ పరిధిలో దూద్‌ఖానాలో బేగంబజార్ జిహెచ్ఎంసీ వార్డు కార్యాలయం, హరిజన సేవ మండలి కమ్యూనిటీ హాల్ చుడిబజార్, గౌలిగూడలోని సంజయ్‌నగర్ కమ్యూనిటీ హాల్, గోషామహాల్ డివిజన్ పరిధిలోని జైభీమ్ కమ్యూనిటీ హాల్, చుడిబజార్ జిహెచ్ఎంసీ వార్డు కార్యాలయం, మహారాణా ప్రతాప్ కమ్యూనిటీ హాల్, లాలా భవన్ కమ్యూనిటీ హాల్, మంగళ్‌హాట్ డివిజన్ పరిధిలోని శివలాల్ కమ్యూనిటీ హాల్, బుడగజంగం డెవలప్‌మెంట్ కమ్యూనిటీ హాల్, ఇందిరానగర్ డాక్టర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, రహీంపుర ప్లే గ్రౌండ్, దత్తాత్రేయనగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, కులీకుతుబ్ షా కమ్యూనిటీ హాల్, కుమార్ వాడి కమ్యూనిటీ హాల్,జాంబాగ్ డివిజన్ పరిధిలోని హిందీనగర్ స్పోర్ట్ కాంప్లెక్స్, పటేల్‌నగర్ టూ కమ్యూనిటీ హాల్, స్వామి దయానందనగర్ కమ్యూనిటీ హాల్, కోఠి మోడల్ మార్కెట్, గన్‌ఫౌండ్రీ డివిజన్ పరిధిలోని విక్టోరియా ప్లే గ్రౌండ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం కమ్యూనిటీ హాల్, మహేశ్‌నగర్ కమ్యూనిటీ హాల్.

## బాలిక అదృశ్యం



రాఖీ(ఫైల్

మెహిదీపట్నం, డిసెంబర్ 27 : మతిస్థిమితం సరిగాలేని బాలిక అదృశ్యమైన సంఘటన హబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం వెలుగుచూసింది.పోలీసులు తెలిపిన ప్రకారం..మల్లేపల్లి అఫ్జల్‌సాగర్ మాంగార్ బస్తీలో నివసించే భారతి కూతురు రాఖీ(17) మంగళవారం రాత్రి తల్లి ఇంట్లో ఉండగా.. ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. తల్లి భారతి పోలీసులకు తన కూతురు కనిపించడం లేదంటూ ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తులో ఉంది.

## కిడ్నాప్‌కు యత్నం.. తప్పించుకున్న బాలిక..!

చాంద్రాయణగుట్ట, డిసెంబర్ 27: పదో తరగతి చదువుతున్న బాలికను ఓ ఆటో డ్రైవర్ కిడ్నాప్ చేసేందుకు యత్నించాడు. పొంచివున్న ప్రమాదాన్ని పసిగట్టిన బాలిక ఆటోలో నుంచి కిందకు దూకి పరుగుతీసి తప్పించుకుంది. జరిగిన ఘటనను కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు బండ్లగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ షాకీర్ అలీ తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రకుంటలో నివసించే పదో తరగతి చదువుతున్న ఓ బాలిక చాంద్రాయణగుట్ట కేశవగిరిలో ట్యూషన్‌కు వెళ్తుంది. రోజువారీ మాదిరిగానే మంగళవారం సాయంత్రం ట్యూషన్ ముగించుకొని కేశవగిరిలో ఆటో కోసం నిలబడి ఉంది. ఆ సమయంలో ప్యాసింజర్ ఆటో వచ్చింది. ఆ ఆటోలో ఇద్దరు మహిళలు ఉండటంతో ఆ బాలిక ఆటోలో ఎక్కింది. అయితే, ఆ ఇద్దరు మహిళలు మార్గం మధ్యలో దిగిపోయారు. ఆటోలో బాలిక మాత్రమే ఉండటం గమనించిన ఆటో డ్రైవర్.. ఆమెను కిడ్నాప్ చేసేందుకు ముఖంపై స్ప్రే చల్లాడు. బాలిక ముఖానికి బురఖా ఉండటంతో ప్రమాదం తప్పింది. వెంటనే అప్రమత్తమైన ఆ బాలిక ఆటో లోనుంచి బయటకు దూకింది. డ్రైవర్‌కు దొరకకుండా పరుగు తీసింది. ఇంటికి చేరుకున్న బాలిక జరిగిన విషయాన్ని తల్లిదండ్రులతో చెప్పింది. వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాలిక ఇచ్చిన సమాచారంతో సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. ఈ కేసును బండ్లగూడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నిషేధిత చైనా మాంజా స్వాధీనం

సిటీబ్యూరో, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): నిషేధిత మాంజాను విక్రయిస్తున్న ఇద్దరు వ్యాపారులను సౌత్ ఈస్ట్‌జోన్ టీమ్ అరెస్ట్ చేసింది. చార్మినార్ గుల్జార్ హౌస్ వద్ద బజాజ్ పతంగ్ ఘర్ పేరుతో వేణుగోపాల్ బజాజ్, కాలాపత్తార్‌లో ఏ1 కైట్ పేరుతో మహ్మద్ షాహజాబ్ పతంగుల, నిషేధిత మాంజాలు విక్రయిస్తున్నారు. ఈ రెండు దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి రూ.10.15 లక్షల విలువైన నిషేధిత నైలాన్ గ్లాస్ కోటింగ్ మాంజాను స్వాధీనం చేసుకున్నారు.

## సగర కులస్తులు రాజకీయంగా ఎదగాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్**



ఉప్పరి శేఖర్‌ను సన్మానిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, పురుషోత్తం స్వామిజీ సగర

రవీంద్రభారతి, డిసెంబర్ 27: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సగర (ఉప్పర) కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగి రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ సగర సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని బుధవారం రవీంద్రభారతిలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సగర (ఉప్పరి) సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర అధ్యక్షత వహించాడు. ముఖ్య అతిథులుగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన పురుషోత్తం సగర స్వామిజీ, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌరక్క సత్యం సగర హాజరై.. సగర జాతి గురువు అపర భగీరథుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురి సగర జాతి రత్నాలను జ్ఞాపికలు, శాలువాలతో సత్కరించారు. ముత్యాలు హరికిషన్ సగర, కుమర స్వామి సగర, భూపేష్ సగర, ఆర్‌బీ ఆంజనేయులు సగర తదితరులు పాల్గొన్నారు.

## దారిదోపిడీ ముఠా అరెస్టు



నిందితుడు మహ్మద్ ఫెరోజ్

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 27 : చెడు వ్యసనాలకు అలవాటు పడి దారి దోపిడీకి పాల్పడుతున్న ఓ ముఠాను చాకచక్యంగా అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టిన ఘటన సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేకున్నది. ఇన్‌స్పెక్టర్ కొత్తపల్లి ముత్తు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 20న తెల్లవారు జామున 2.30 గంటల సమయంలో నారాయణపేట ప్రాంతానికి చెందిన నరేశ్ కోఠిలోని ఉస్మానియా మెడికల్ కళాశాల బస్‌స్టాప్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో బైక్‌పై వచ్చిన ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు అడ్డగించి నరేశ్‌ను బెదిరించి తన వద్ద ఉన్న సెల్‌ఫోన్‌ను, చేతికి ఉన్న సిల్వర్ బ్రాస్లెట్, రూ.4 వేలను బలవంతంగా లాక్కొని అక్కడి నుంచి పరారయ్యారు. ఆందోళనకు గురైన నరేశ్ సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసును నమోదు చేసుకున్న పోలీసులు సీసీటీవీ పుటేజీల ఆధారంగా దోపిడీకి పాల్పడింది వరంగల్‌కు చెందిన మహ్మద్ ఫెరోజ్(29), అనిల్, ఓ బాలుడు(16)గా గుర్తించారు. బుధవారం ఇసామియాబజార్‌లో నింది తులు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారంతో నిందితుల్లోని మహ్మద్ ఫెరోజ్‌ని, మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి సెల్‌ఫోన్‌ను, నగదును స్వాధీనం చేసుకున్నారు. కాగా, మహ్మద్ ఫెరోజ్‌ను జైలుకి తరలించగా, మైనర్ బాలుడిని జువైనల్ హోంకి తరలించామన్నారు. ఇదిలా ఉండగా, మరో నిందితుడు అనిల్ పరారీలో ఉన్నట్లు, త్వరలోనే అతడిని పట్టుకుంటామన్నారు. ఈ కేసులో ప్రధాన ని ందితులైన మహ్మద్ ఫెరోజ్, అనిల్‌లు పాత నేరస్థులుగా గుర్తించారు. వీరివురిపై వరంగల్‌లో దొంగతనం కేసులు ఉన్నాయని వివరించారు.